# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
శుక్రవారం
15-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## ఇసుక అక్రమ రవాణా



వివరాలు 02లో..



# కౌన్ బనేగా బీజేపీ అభ్యర్థి

## ఖమ్మం ఎంపీ టిక్కెట్ జగలంకేనా?

### తాజాగా ఖమ్మం అభ్యర్థి ప్రకటనపై ఉత్కంఠ..



ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్

**బీజేపీకి అంతగా పట్టులేని** ఖమ్మం జిల్లాలో ఖమ్మం పార్లమెంటు టిక్కెట్ ఎవరికి కేటాయిస్తారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వరరావును అభ్యర్థిగా ప్రకటించగా అధికార కాంగ్రెస్ లో విపరీతమైన పోటీ నేపథ్యంలో ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. కాగా ఇటీవలే బీజేపీ తీర్థం పుచ్చుకున్న కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకు ఖమ్మం ఎంపీ టిక్కెట్ కేటాయిస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే బీజేపీలోనూ టిక్కెట్ ఆశిస్తున్న వారు లేకపోలేదు. ఖమ్మంలో ప్రముఖ వైద్యుడు గోంగూర వెంకటేశ్వర రావు బీజేపీ ఖమ్మం అభ్యర్థిని తానేనని చెప్పుకుంటు న్నారు. కాగా జలగం వెంకట్రావు చేరికతో జిల్లాలో పరిచయం అవసరంలేని జలగంకే అంతిమంగా టిక్కెట్ దక్కుతుందన్న చర్చ మొదలైంది.

మిగతా 2లో..



# ఏలూరినా మజాకా?

## ఎస్సీ కార్పోరేషన్ ఈడీగా ఏలూరి శ్రీనివాసరావు

### జిల్లాలో ప్రముఖులు, ఉద్యోగ సంఘాల అభినందనలు

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

**తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్** అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఐడీఓసీ ఖమ్మంలో ఉదయం 10 గంటలకు జాయిన్ అవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ గౌతమ్‌ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. తదనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఈడి గా ఉద్యోగంలో తనని ఎక్కడ నుండి అయితే పంపించారో అక్కడే అదే చోట గురువారం జాయిన్ అయ్యి అదే సీట్లో కూర్చున్న ఆ సందర్భంగా ఖమ్మం జిల్లా టీజీవో టీజీఓ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్య నారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వల్లోజీ శ్రీనివాసరావు ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ ప్రసన్న కుమార్ మెడికల్ డిపార్ట్మెంట్ ఏఓ శ్రీనివాసరావు కృష్ణకుమారి విజయ్ కుమార్ సాగర్ శారద గోపి బట్టు వెంకన్న సాయికుమార్ తదితర గెజిటెడ్ అధికారు లందరూ పాల్గొని ఏలూరి శ్రీనివాస




రావు గారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిఎన్ న్యూస జిల్లా నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటుపల్లి శ్రీనివాసరావు పొట్టపింజర రామయ్య బాలకృష్ణ దుర్గాప్రసాద్ ఆయుష్ డిపార్ట్మెంట్ రాష్ట్ర బాధ్యులు ప్రకాష్ రవిచంద్ర తాళ్లూరి శ్రీకాంత్ కోణార్ జయపాల్ రుక్మారావు మిగతా 2లో..



# రాష్ట్రపతికి చేరిన జమిలి వివరాలు

- 18,629 పేజీల నివేదిక అందచేసిన కోవింద్
- 190 రోజుల పాటు వివిధ వర్గాల నుంచి అభిప్రాయ సేకరణ
- రాష్ట్రపతిని కలిసి నేవదిక అందించిన రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి14:

**సమిలి ఎన్నికలపై అధ్యయనం జరిపిన** కోవింద్ కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్ంరౌపది ముర్ముకు అందచేసింది. ఒకే దేశం.. ఒకే ఎన్నికలు పేరిట దేశంలో అన్నిరకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందజేశారు. దాదాపు 190 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలు రంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు మిగతా 2లో..



# రుణమాఫీ హామీపై కాంగ్రెస్ దొంగాట

కెరటం న్యూస్ మధిర ప్రతినిధి:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రమాణ స్వీకారం రోజే రైతులకు రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించకపోవడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమేనని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు మధిర మండల పర్యటనలో భాగంగా మధిర అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడిన శ్రీధర్ రెడ్డి అధికారంలోకి రావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని నమ్మబలికి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని రైతు భరోసా దేవుడెరుగు ఇంతవరకు రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలే రాలేదని శ్రీధర్ రెడ్డి మిగతా 2లో..



# డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ

- కొడుకుతో కలసి చర్చలు
- కాంగ్రెస్‌లో చేరుతారన్న జోరు ప్రచారం..
- నేడు ప్రియాంకతో భేటీ?

2

# అన్ని రంగాల్లో దేశాభివృద్ధి..

- ప్రధాని మోదీతోనే అభివృద్ధి సాధ్యం..
- బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్


2



# సీఏఏపై వెనక్కి తగ్గం..

- ఇది ఎవరికీ వ్యతిరేకం కాదన్న హోమంత్రి
- విపక్షాల వాదనల్లో అర్థం లేదన్న అమిత్ షా
- 370 ఆర్టికల్ రద్దు సమయం లోనూ ఇలాగే చేశారి విమర్శలు

2





# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం

- కూటమి పేరుతో వస్తున్న వారి నిజస్వరూపం గుర్తించండి
- ప్రజాసంక్షేమం కొనసాగాలంటే వైకాపా గెలవాలి
- 14 ఏళ్లు సిఎంగా చంద్రబాబు చేసిందేమిటో చూడండి
- పవన్ కళ్యాణ్ ఓ మ్యారేజ్ స్టార్ మాత్రమే..
- బనగానపల్లిలో ఇబిసి నేస్తం నిధులు విడుదల
- చంద్రబాబు, పవన్‌లపై ఘాటు జగన్ ఘాటు విమర్శలు

నంద్యాల, కెరటం న్యూస్-మార్చి14:

పేదల భవిష్యత్తుపై యుద్ధానికి చంద్రబాబు కూటమి మరోసారి సిద్ధమైందని.. ఈ ఎన్నికల్లో ఓటు అనే దివ్యాస్త్రాన్ని వాళ్ల మీద జాగ్రత్తగా ప్రయోగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇచ్చారు. పేద ప్రజలకు చేస్తున్న సంక్షేమాన్ని కొనసాగించాలంటే వైకాపా మళ్లీ గెలవాల్సి ఉందన్నారు. బనగానపల్లెలో మిగతా 2లో..

కెరటం న్యూస్

శుక్రవారం 15, మార్చి 2024

# సీఏఏపై వెనక్కి తగ్గం..

**న్యూఢిల్లీ, కెరటం న్యూస్-మార్చి14:**

సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష కాంగ్రెస్ సహా తృణమూల్, సీపీఐ, ఆప్, సమాజ్‌వాదీ, డీఎంకే తదితర పార్టీలు ఈ చట్టాన్ని ఇప్పటికే వ్యతిరేకించాయి. తమ రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అమలు చేయబోమని స్పష్టం చేస్తున్నాయి. ఈ చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు కూడా వెల్లువెత్తున్నాయి. పలువురు ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సీఏఏ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. సీఏఏను ఎప్పటికీ వెనక్కి తీసుకోబోమని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏ దేశ ముస్లింలైనా భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అయితే, ఇప్పుడు తీసుకొచ్చిన చట్టం మాత్రం విభజన కారణంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్ దేశాల్లో మతపరమైన హింసను ఎదుర్కొంటూ భారతదేశానికి రావాలని నిర్ణయించుకున్న ముస్లిమేతర మైనారిటీల కోసం ఉద్దేశించినదని షా వెల్లడించారు. ఇదే సందర్భంలో విపక్షాలపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఏ పనీ లేదని అన్నారు. సర్జికల్ స్ట్రైక్స్‌, ఎయిర్ స్ట్రైక్స్‌ను కూడా స్వార్థ రాజకీయాల కోసం చేసినట్లు వారు విమర్శిస్తుంటారని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోకూడదా..? అని షా ప్రశ్నించారు. ఆర్టికల్ 370 రద్దును కూడా రాజకీయ లబ్ది కోసం చేసినట్లు ప్రతిపక్షాలు పేర్కొన్నాయని అమిత్ షా మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే చట్టాన్ని ఉపసంహరిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని అన్నారు. వారు ఎన్నటికీ అధికారంలోకి రాలేరని, మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని రద్దు చేయడం అసాధ్యమని షా పేర్కొన్నారు. భారత పౌరసత్వం కోసం అందరికీ తలుపులు తెరిచే ఉన్నాయని ఈ సందర్భంగా అమిత్ షా పేర్కొన్నారు. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు చేస్తున్న వాదనలో వాస్తవం లేదన్నారు. అది ఆర్టికల్ 14కు ఎలాంటి భంగం కలిగించదని వెల్లడించారు. ఈ చట్టంపై దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది. నాలుగేండ్ల కిందట ఆమోదం పొందిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను తాజాగా అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హులైన వారు భారత పౌరసత్వం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా ఓ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు. వెబ్ పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం అందుబాటులోకి తెచ్చింది.ం

# అన్ని రంగాల్లో దేశాభివృద్ధి..

**హైదరాబాద్, కెరటం న్యూస్-మార్చి14:**

దేశాన్ని అన్ని రంగాల్లో మోదీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రపంచ దేశాలన్నీ మోదీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నాయని బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దేశానికి మోదీ పాలనే శరణ్యమన్నారు. ప్రపంచ దేశాలు కూడా మోదీ నాయకత్వంపై నమ్మకంతో ఉన్నాయన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్- బండ్లగూడ రోడ్డులోని మహవీర్ హరిణ వనస్థలి పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని వాకర్స్‌ను కోరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. మరోసారి మోదీ ప్రభుత్వమే రావాలని దేశమంతా కోరుకుంటుందని, రాష్ట్రంలోనూ మెజారిటీ సీట్లు బీజేపీయే గెలుచుకోబోతుందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి సురేందర్‌నాథ్‌యాదవ్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ డిజిటల్ విప్లవాన్ని ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మోదీదేనన్నారు. మూడో సారి ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు తమ ఓటు హక్కుతో ఆశీర్వదించాలన్నారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, క్లళెం రవీందర్‌రెడ్డి, వనిపల్లి శ్రీనివా?సరెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, నర్సింహగుప్తా, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, నవజీనవ్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# డికె శివకుమార్‌తో మల్లారెడ్డి భేటీ

**బెంగళూరు, కెరటం న్యూస్-మార్చి14:**

లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్‌ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొరి వెంట ఒకరు కారు దిగుతూ అధికార పార్టీ హస్తంతో దోస్తీ కడుతున్నారు. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎంపీలతో పాటు మాజీలుగా మారిన పలువురు కీలక నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తో కలిసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కర్నాటక కాంగ్రెస్ నేత డికె శివ కుమార్‌తో మల్లారెడ్డి, భద్రారెడ్డి భేటీ ఆసక్తిగా మారింది. బెంగళూరులో డికెను మల్లారెడ్డి, ఆయన కుమారుడు భద్రారెడ్డి కలిశారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా మల్లారెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారం జరుగుతోంది. మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరితే మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ తన కుమారుడికి ఇవ్వాల్సిందిగా కోరుతున్నట్టు సమాచారం. బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేసేందుకు మల్లారెడ్డి కుమారుడికి ఆ పార్టీ అధినేత కెసిఆర్ ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఐనా తండ్రీ కుమారులు కాంగ్రెస్ అగ్రనేత డికె శివ కుమార్‌ను కలవడం రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది. దీంతో పార్టీకి ఎంతో నమ్మిన బంటుగా ఉండే మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత మల్లారెడ్డి త్వరలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు స్పష్టం అయ్యింది. ఇప్పటికే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ని మల్లారెడ్డి, మరో నేత మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం కలిసినట్లు తెలుస్తోంది. బెంగళూరులోని ఓ హోటల్లో డీకే శివకుమార్‌తో మంతనాలు జరిపారు. కాంగ్రెస్‌లో చేరేందుకు ఇరువురు దాదాపు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అపాయింట్మెంట్ కోరారు. దీన్ని బట్టి అతి త్వరలోనే మల్లారెడ్డి కాంగ్రెస్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ నేతలు వరుసగా కాంగ్రెస్, బీజేపీలోకి జంప్ అవుతున్నారు. దీంతో రానున్న లోక్ సభ ఎన్నికలనాటికి బీఆర్‌ఎస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది.

# కౌన్ బనేగా బీజేపీ అభ్యర్థి

(మొదటి పేజీ తరువాయి..)

**జిల్లాలో టీఆర్ఎస్ తొలి ఎమ్మెల్యే..**

గులాబీ జెండా పట్టుకునే నాథులే లేని ఆ రోజుల్లో ఆయన ఖమ్మంలో ఆ పార్టీ తరపున గెలిచిన ఏకైక ఎమ్మెల్యే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు వెంకట్రావు కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాల్లో కీలక నేత. గతంలో తన తండ్రి పని చేసిన కాంగ్రెస్ పార్టీలో కొనసాగి ఆ తర్వాత ఆ పార్టీలో తనకు సముచిత స్థానం లభించకపోవడంతో 2014 ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. ఆ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా జలగం పోటీలో నిలిచి నాడు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు పై విజయం సాధించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ గెలిచిన ఏకైక సీటు కొత్తగూడెం మాత్రమే. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావుపై పోటీ చేసి స్వల్ప మెజారిటీ తేడాతో ఓటమి చెందారు. కాగా ఆ తర్వాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు జలగం భవిష్యత్తును మసకబారేలా చేశాయి. కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన వనమా ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో జలగం ప్రాధాన్యత తగ్గుతూ వచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు బిఆర్ఎస్ తరపున టికెట్ లభిస్తుందని ఆశించి భంగపడ్డారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వనమా వెంకటేశ్వరరావుకే బీఆర్ఎస్ తరపున పోటీ చేసే అవకాశం లభించడంతో జలగం వెంకట్రావు భంగపాటుకు గురయ్యారు. అయితే ఎలాగైనా ఆ ఎన్నికల్లో పోటీలో నిలవాలని భావించిన ఆయన తొలుత కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఆశించారు. ముమ్మర ప్రయత్నాలు చేసినప్పటికీ సిపిఐ పార్టీతో కాంగ్రెస్ పొత్తు నేపథ్యంలో కొత్తగూడెం స్థానాన్ని సిపిఐ పార్టీకి కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ లోనూ ఆయనకు చుక్కెదురయింది. ఈ పరిణామాల నేపథ్యంలో జలగం వెంకట్రావు బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగి సిట్టింగ్ అభ్యర్థి వనమాకు గట్టి పోటీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. దీంతో కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రమే మారిపోయింది. టిఆర్ఎస్ కు అలాగే కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కునంనేని సాంబశివరావుకు మధ్య మాత్రమే గట్టి పోటీ ఉంటుందని భావించిన క్రమంలో జలగం వెంకట్రావు రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచి ప్రధాన అభ్యర్థులిద్దరికీ గట్టి పోటీ ఇచ్చారు. చెప్పుకోదగిన ఓట్లను సాధించారు కూడా.

**టిక్కెట్ ఆశించే బీజేపీలోకి..?**

జలగం వెంకట్రావు ఖమ్మం టిక్కెట్ ఆశించే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. జిల్లాకు చెందిన పొంగులేటి సుధాకర్ రెడ్డి బీజేపీ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ఖమ్మం టిక్కెట్ ఇచ్చే హామీ మేరకే వెంకట్రావును పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఆ పార్టీకి కూడా పెద్దగా పట్టులేని క్రమంలో రాజకీయ నేపథ్యం కలిగి, బలమైన అభ్యర్థిని పోటీలో నిలిపితే బాగుంటుందని బీజేపీ అధిష్టానం భావించి జలగంను చేర్చుకున్నట్లు చర్చ జరుగుతోంది. ఒకవేళ బీజేపీ అధిష్టానం ఖమ్మం టిక్కెట్ ను జలగం వెంకట్రావుకే కేటాయిస్తే త్రిముఖ పోటీ అనివార్యం కానుంది.

# రుణమాఫీ హామీపై కాంగ్రెస్ దొంగాట

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపించారు వెంటనే ముఖ్యమంత్రి స్పందించి రైతు రుణమాఫీ హామీ కార్యాచరణ ప్రారంభించకపోతే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రైతులు తగు రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా యువమోర్చ అధ్యక్షులు ఉపేంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, యువమోర్చ జిల్లా కార్యదర్శి, నాగభూషణం పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరి నా మజాకా?

(మొదటి పేజీ తరువాయి..)

చంద్రశేఖర్ శ్రీధర్ సింగ్ వినయ్ కుమార్ ప్రసన్న కుమార్ ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది హనుమంతరావు తదితరులు ఐసిడిఎస్ ఉద్యోగిని ఉద్యోగులు ఐకెపి ఉద్యోగిని ఉద్యోగులు జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ రాజేష్ మీరా సాహెబ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు ఔట్సోర్సింగ్ సంఘ నాయకులు వినోద్ శేష సంఘ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పేదల భవిష్యత్‌పై చంద్రబాబు యుద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

వైఎస్సార్ ఈబీసీ నేస్తం నిధుల విడుదల సందర్భంగా చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియాపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవంక.. మనకు ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబును, దత్తపుత్రుడిని చూడండి. వీరిద్దరి పేరు చెబితే అక్కచెల్లెమ్మలకు ఏం గుర్తుకొస్తుంది?. చంద్రబాబు పేరు చెబితే 14 సంవత్సరాలు, 3 సార్లు సీఎం అయిన వ్యక్తి పేరు చెబితే గుర్తొచ్చేది బాబు చేసిన వంచనలు గుర్తుకొస్తాయి. పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసిన దగా గుర్తుకొస్తుంది.? ఆయన చేసిన ఒక్కటంటే ఒక్క మంచీ గుర్తుకురాదు. ఒక్క స్కీము కూడా గుర్తుకురాని పరిస్థితి. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే ఓ మోసగాడు గుర్తుకొస్తాడు. ఏదేండ్లకోకసారి కార్లు మార్చినట్లుగా భార్యలను మార్చే ఒక మ్యారేజీ స్టార్, ఓ వంచకుడు గుర్తుకొస్తాడు. ఒకరికి విశ్వసనీయత లేదు. మరొకరికి విలువలు లేవు. వీరు మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి ఈరోజు మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారు.. కాదు కాదు.. మూడు పార్టీలుగా కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్ మీద యుద్ధానికి వస్తున్నారని హెచ్చరించారు. దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమం ఇక్కడ బనగానపల్లె నుంచి చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన ఓసీ అక్కచెల్లెమ్మలు, వారి కుటుంబాలకు కూడా మంచి చేస్తూ ఈరోజు మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఈబీసీ నేస్తం అనే ఈ పథకంతో 45నుంచి 60 సంవత్సరాల వయసులో ఉన్న నా అక్కచెల్లెమ్మలందరికీ రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, క్షత్రియ, వెలమ, బ్రాహ్మణ.. తదితర ఓసీల్లో ఉన్న అక్కచె÷-లలెమ్మలకు కూడా ఆర్థిక స్వావలంబన కలిగిస్తూ ఏటా రూ.15,000 చొప్పున వరుసగా చేయి పట్టుకుని నడిపిస్తూ మూడేళ్లపాటు సహాయం అందించే కార్యక్రమంమే ఈ వైఎస్సార్ ఈబీసీ నేస్తం అన్నారు. పేదరికానికి కులం ఉండదు. పేదవాడు ఎక్కడ ఉన్నా కూడా వారికి తోడుగా ఉండగలిగే మనసు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు ఉండాలి. ఆదుకునే గుణం ఉండాలి, తోడుగా నిలబడాలి అనే ఆరాటం ఉండాలి. వైఎస్సార్ ఈబీసీ నేస్తంగానీ, వైఎస్సార్ కాపు నేస్తంగానీ మేనిఫెస్టోలో పెట్టినవి కావు. అయినా వారికి త తోడుగా ఉండాలని, పేదరికం వల్ల వారు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదని వారి కోసం కూడా అడుగులు వేసిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. ఈరోజు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,19,528 మంది నా అక్కచె÷-లలెమ్మలకు 629 కోట్లు వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నాం. ఈరోజు జమ చేస్తున్న ఈ సొమ్ముతో కలుపుకొంటే మూడు దఫాల్లో 4,95,269 మంది అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ రూ.1877 కోట్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా మంచి చేయగలిగాం అని అన్నారు. ఈబీసీ నేస్తం పథకంలో కొత్తగా ఆర్థిక సాయం అందుకుంటున్న అక్కచెల్లెమ్మలు 65618 మంది అయితే, 107824 మంది నా అక్కచెల్లెమ్మలు ఇదే ఈబీసీ నేస్తం రెండు సార్లు పొందారు. 3,21,827 మంది మొత్తంగా మూడు సార్లు వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా లబ్ధి అందుకున్నారు. వరుసగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తోడుగా నిలుస్తూ చేయిపట్టుకుని నడిపించగలిగితే, ఈ డబ్బులతో వ్యాపారం చేసుకునే పరిస్థితి ఉంటుంది. తమ కాళ్లపై తాము నిలబడే పరిస్థితి ఉంటుంది. వారి కుటుంబాలన్నీ బాగు పడే పరిస్థితి వస్తుంది.? ఈ వ్యాపారంతో నెలనెలా కనీసం 610 వేలు అదనంగా ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది. వైఎస్సార్ చేయూత ద్వారా 4560 సంవత్సరాల వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు మంచి జరిగిస్తూ వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4560 సంవత్సరాల వయసున్న కాపు అక్కచె÷-లలెమ్మలకు అండగా నిలబడటం, ఆర్థిక సాధికారతకు సహకారం అందిస్తున్నట్లుగానే వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా ఓసీ కుటుంబాల అక్కచె÷-లలెమ్మలకు అండగా ఉంటున్నాం. మంచి జరిగిస్తూ ఒక చేయూత ద్వారానే నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచె÷-లలెమ్మలకు దాదాపుగా 33,14,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 4,64,000 మందికి మంచి జరిగిస్తూ అడుగులు పడ్డాయి. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా 4,95,000 మందికి మంచి జరిగించాం. మొత్తంగా 4560 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న అక్కచె÷-లలెమ్మలు 44,74,000 మందికి మంచి జరిగిస్తూ ఈ 58 నెలల కాలంలో అడుగులు పడ్డాయి. అక్కచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ గానీ, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలపంపిణీ, అక్కచె÷-లలెమ్మల పేరిటే రిజిస్ట్రేషన్, ఇళ్లు కట్టించే కార్యక్రమం, విద్యా దీవెన, వసతి దీవెన.. ఇవన్నీ కూడా నా అక్కచె÷-లలెమ్మలు బాగుండాలి, కుటుంబాలు బాగుండాలని ఎక్కడా కూడా కులం చూడటం లేదు, వర్గం, మతం, ప్రాంతం, చివరకు ఏ పార్టీకి ఓటు వేశారనేది కూడా చూడటం లేదు? అర్హత ఉంటే చాలు.. ప్రతి అక్కచె÷-లలెమ్మకూ తోడుగా ఉంటూ ఎక్కడా లంచాలు, వివక్షకు చోటు లేకుండా నేరుగా అక్కచె÷-లలెమ్మలకు తోడుగా ఉంటూ అడుగులు వేస్తున్నాం. అవ్వాతాతలు, అక్కచె÷-లలెమ్మలు, రైతన్నలు, అందరి ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ వారి ఇంటికే వచ్చి చిక్కటి చిరునవ్వులతో వాలంటీర్ ఇస్తూ అండగా నిలబడుతున్న పరిస్థితి.? గ్రామంలోనే సచివాలయం ఏర్పాటు చేసి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ఇంటి వద్దకే సేవలందిస్తున్న పరిస్థితి కేవలం ఈ 58 నెలల పాలనలోనే జరిగింది. సంక్షేమ పథకాల్లో సింహ భాగం నా అక్కచె÷-లలెమ్మల పేరుమీదే, వారి పేరు మీదే బ్యాంకు అకౌంటు తెరిచి అందులో నేరుగా జమ చేస్తూ వారి చేతికే అందిస్తున్న ప్రభుత్వం కూడా ఇంతకుముందు ఎప్పుడూ జరగని విధంగా జరిగిస్తున్నది కేవలం ఈ 58 నెలల కాలంలోనే.. అని అన్నారు. ఇలా ఈ 58 నెలల కాలంలోనే ఎప్పుడూ జరగని, చూడని విధంగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కడం, నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా వెళ్లిపోవడం..? ఎప్పుడూ జరగని విధంగా అడుగులు పడిన పరిస్థితులు ఇప్పుడే కనిపిస్తున్నాయి. ఇందులో రూ.1.89 లక్షల కోట్లు నా అక్కచె÷-లలెమ్మలకే నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లిపోయిన పరిస్థితి ఉంది. మహిళా సాధికారత పరంగా ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసి, అందులో ఏదైతే హామీలిచ్చామో ఆ హామీలన్నీ ఒక భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలను అమలు చేసి ఈరోజు ఆ మేనిఫెస్టో తీసుకొని నేరుగా మీ ఇంటికి వచ్చి మన ప్రజా ప్రతినిధులు మీరే చూడండి. చెప్పిన ప్రతి ఒక్కటీ జగనన్న చేసి చూపించాడని, మీరే టిక్కు పెట్టండని ధైర్యంగా మీ ఇంటి గడప తొక్క గలిగిన పరిస్థితి ఒక్క వైఎస్సార్సీపీకి మాత్రమే ఉంది. ? మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు ప్రజల్ని మోసం చేయడం, రంగురంగుల హామీలివ్వడం, వచ్చిన తర్వాత చెత్తబుట్టలో వేయడం అనే సంప్రదాయాన్ని మారుస్తూ ఒక బైబిల్, భగవద్గీత, ఖురాన్ గా భావించిన పరిస్థితి కేవలం మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని జగన్ అన్నారు. ఇదే ముగ్గురు ఇదే చంద్రబాబు, ఇదే పవన్ కల్యాణ్, ఇదే దత్తపుత్రుడు, ఇదే బీజేపీతోనే కలిసి 2014లో కూడా ఇప్పుడు చెబుతున్న మోసపూరిత వాగ్దానాలు ఇదే మాదిరిగేనే స్టేజీ మీద కూర్చొని ఎన్నికల మేనిఫెస్టో అంటూ ఈ మాదిరిగా ఇచ్చారు. చంద్రబాబు సంతకం పెట్టి మరీ ప్రతి ఇంటికీ పంపించాడు. ఇందులో ఈయన రాసిన మాటలు, వాగ్దానాలు.. రైతులకు రుణ మాఫీపై మొదటి సంతకం చేస్తానన్నాడు.రూ. 87,612 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని ఎగనామం పెట్టాడు. పొదుపు సంఘాల రుణాలు 14205 కోట్లు మాఫీ చేస్తానని, అడ్డగోలుగా మోసం చేశాడు. మహిళా రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ కథ దేవుడెరుగు.. విజయవాడలో ఏకంగా కాల్ మనీ సెక్స్ రాకెట్ నడిపించారు. ఆడబిడ్డ పుట్టిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు ఖాతాల్లోకి వేస్తానన్నారు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఆడపిల్ల పుట్టినప్పుడు మీకుగానీ, మీకు తెలిసిన వారికిగానీ ఒక్కరికైనా రూ.25 వేలు బ్యాంకు అకౌంట్లోకి డిపాజిట్ చేశాడా అని అడుగుతున్నా. ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వకపోతే ప్రతి ఇంటికీ రూ.2 వేల నిరుద్యోగభృతి. 5 సంవత్సరాలకు రూ.1.25 లక్షలు. ఒక్కరికంటే ఒక్కరికైనా ఇచ్చాడా?. ఈ మాదిరిగా పాంప్లేట్లు చూపించాడు. రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానన్నాడు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఏకంగా హైటెక్ సిటీలు కడతానన్నాడు. మేనిఫెస్టో అని తెచ్చాడు. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు మహాలక్ష్మి పేరుతో రూ.25 వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నారు. ఒడంటి బిడ్డ పథకం ద్వారా పేద గర్భిణులకు రూ.10 వేలు అందిస్తామన్నారు. పేద మహిళలకు స్మార్ట్ ఫోన్లు ఉచితంగా ఇస్తామన్నారు. సంవత్సరానికి ఒక్కో కుటుంబానికి 12 వంట గ్యాస్ సిలిండర్లు, ఒక్కో సిలిండర్ పై రూ.100 సబ్సిడీ. 5 ఏళ్లలో రూ.6,00 ఇస్తామన్నారు. హైస్కూలు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కుటీర లక్ష్మి తీసుకొచ్చి ఆర్థిక స్వావలంబన ఇస్తామన్నారు. ఇవన్నీ కేవలం మహిళలకు సంబంధించిన 9 హామీలు... ఇందులో ఏ ఒక్కటైనా చంద్రబాబు అనే వ్యక్తి ఆయన సీఎం అయిన తర్వాత 2014-19లో ఆయన, ఆయనతోపాటు దత్తపుత్రుడు, ఈ బీజేపీ ముగ్గురూ కలిసి ఫొటోలు దిగి, మేనిఫెస్టో రిలీజ్ చేసి, సంతకాలు పెట్టి ఇంటింటికీ పంపించాడు. ఒక్కటంటే ఒక్కటైనా చేశాడా? అని అడుగుతున్నా.. అని అన్నారు. ఇంతటి దారుణంగా మోసం చేస్తున్న ఈ వ్యక్తులకు మనం మళ్లీ వచ్చే ఎన్నికల్లో మళ్లీ మనల్ని మోసం చేస్తూ, రంగు రంగుల మేనిఫెస్టో అని పేర్లు చెబుతూ, మళ్లీ మోసం చేసేందుకు ప్రతి ఇంటికీ కేజీ బంగారం ఇస్తామని చెబుతూ, ప్రతి ఇంటికీ బెంజ్ కారు కొనిస్తామని చెబితే ఇలాంటి మోసాలను నమ్మడం ధర్మమేనా, న్యాయమేనా? ఆలోచన చేయమని అడుగుతున్నా. మీ బిడ్డ ఒకవైపున మేనిఫెస్టో అనేది చెబితే 2019లో రిలీజ్ చేస్తే ఒక బైబిల్ గా, భగవద్గీత, ఖురాన్ గా భావిస్తూ ఏకంగా 99 శాతం హామీలు అమలు చేసి మీ దగ్గరికి వచ్చి ఆశీస్సులు అడుగుతున్నాడు. మరోవైపున పచ్చి మోసగాళ్లు, పచ్చి దగాకోర్లు, పచ్చి మాయామాంత్రికులు మరోవైపున ఉండి యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో మీ బిడ్డకు మోసం చేయడం చేతకాదు.

# ఇసుక అక్రమ రవాణా

**కెరటం న్యూస్ ఖమ్మం :**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ మున్నేటి నుంచి అక్రమంగా తరలిస్తున్న ఉసిక దందాని పట్టించుకునే అధికారులు ఎవరూ లేరా? లేకుంటే ప్రభుత్వ నిర్లక్ష్యమా?ఎటువంటి స్పందన లేని పోలీస్ అధికారులు మరియు మైనింగ్ అధికారులు. రాత్రి సమయంలో 10 గంటలు దాటిన తర్వాత విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనదారులు . పోలీస్ యంత్రాంగం కూడా గప్చుప్ చమరు బుద్ధి అనే రీతిలో ఏర్పడింది. రాత్రి సమయం పది గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు జరిగే అక్రమ ఇసుక రవాణా పట్టించుకునే నాథుడే లేడు. ఈ అక్రమ రవాణా ఇసుకపై తక్షణమే ప్రజలు కోరుకుంటున్నారు. తెల్లవార్లు నిద్రలేని రాత్రులు గడుపుతూ నిద్రమత్తులో జరగరాని ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి. అయినప్పటికీ పోలీసు అధికారులు నిర్లక్ష్యం. ఓవర్ లోడ్ తో మరియు ఓవర్ స్పీడ్ తో వెళ్తున్న వాహనాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రపతికి చేరిన జమిలి వివరాలు

(మొదటి పేజీ తరువాయి..)

సమాచారం. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లు గా బలంగా ప్రచారం చేస్తున్న మోదీ సర్కారు.. 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్ర మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది.ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని సమాచారం. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందజేయవచ్చని తెలుస్తోంది. దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ అధ్యాయనం పూర్తయ్యింది. దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ, మున్సిపాల్టీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కమిటీ ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో జమిలి ఎన్నికల నిర్వహణ మనదేశంలో ఎంతవరకు సాధ్యం, ఇతర అంశాలపై వివిధ వర్గాల నుంచి సమాచారం,

# వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలకు

# గ్యారంటీ ఇవ్వాల్సి బాధ్యత మోడీ ది

➢ ఢిల్లీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్‌కు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఖమ్మంలో రైతుల డిమాండ్

**ఖమ్మం, మార్చి 14, 2024 (గురువారం)**

ఆదానీ- అంబానీ ల వ్యాపార సామ్రాజ్యానికి గ్యారంటీ ఇస్తూ వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలకు నో గ్యారంటీ అంటు నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ రైతులను మోసం చేసింది అని రైతు సంఘాల నేతలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న రైతు సంఘాల ప్రతినిధులతో చేసుకున్న ఒప్పందములోని వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం, రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడం, ఢిల్లీ ఉద్యమంలో అమరులైన రైతులకు ఆర్థిక సహాయం, విద్యుత్ ప్రైవేటీకరణ నిలుపుదల, స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రీపెయిడ్ అమలు వద్దని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని గురువారం ఢిల్లీ రాంలీలా మైదానంలో జరుగుతున్న కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్‌కు మద్దతుగా ఖమ్మంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు, జిల్లా అధ్యక్షుడు దొడ్డపాటి రమేష్, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్, రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కార్పొరేట్ అనుకూల విధానాల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. భారత దేశంలో మూడు దశాబ్దాల నుంచి



అమలు అవుతున్న సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ విధానాల దుష్పరిణామాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంకు దారితీసిందని అన్నారు. నరేంద్ర మోడీ దేశానికి గ్యారంటీ అంటు ప్రచారం సాగుతోంది కాని రైతులు శ్రమతో పండిరచిన పంటకు మద్దతు ధర గ్యారంటీ ఇవ్వటం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, మలీద్ నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఎస్ కె మీరా, సంగయ్య, కుటుంబరావు, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, అడపా రామకోటయ్య, జానీమియా, సింగు నరిసింహారావు, పోటు కళావతి, వై జానకి, ఖాసిం, మురళి, బందెల వెంకయ్య, అశోక్, శివరామకృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శ్రామికోద్యమ నిర్మాత కారల్ మార్క్స్‌కు

# నివాళులు అర్పించిన న్యూడెమోక్రసీ

➢ ప్రపంచ పీడిత ప్రజల విముక్తి సిద్ధాంత కర్త కారల్ మార్క్స్

➢ సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు

**(కెరటం న్యూస్ ఖమ్మం ప్రతినిధి)**

వర్గ పోరాట సిద్ధాంతాన్ని స్వీకరించి కార్మిక వర్గం సోషలిజాన్ని సాధించుకోడానికి నిర్వహించాల్సిన చారిత్రక పాత్రను కారల్మార్క్స్ వివరించారని,శ్రమకు తగ్గ ఫలితం చెల్లించకుండానే అదనపు విలువలను కొల్లగొట్టడం ద్వారా పెట్టుబడి ఎలా లాభపడుతుందో కారల్ మార్క్ బట్టబయలు చేశారనీ, సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు.కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ



ఖమ్మం జిల్లా కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉద్భవించిన గొప్ప ఆలోచనా పరులలో ప్రముఖులుగా కార్ల్ మార్క్స్ ని నేటికీ పరితపిస్తూనే ఉన్నారనీ, మార్క్స్ రచనలు ఆయన కాలానికే పరిమితమైనవి కాదనీ, ఇప్పటికీ అవి గొప్ప ఆసక్తిని,చర్చను లేవనెత్తేవిగా ఉన్నాయి. 2008 లో బ్యాంక్ లు, స్టాక్మార్కెట్లు ప్రపంచ వ్యాపితంగా కుప్పకూలిపోయి, ప్రపంచ ఆర్థిక సంక్షోభం తలెత్తిన సందర్భంలో రుజువైంది అని. మార్క్సిస్టు సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంధాన్ని చదివి సంక్షోభ కారణాలను నాడు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ పెట్టుబడిదారి విధానం నిరంతరం అస్థిరతను ఎదుర్కుంటుందని మార్క్స్ చేసిన సూత్రీకరణ రుజువు చేయబడిందని మార్క్సిజానికి కాలం చెల్లిందని, వర్గ పోరాటాల శకం ముగిసిందనే వారికి ప్రపంచంలో సంభవిస్తున్న అనేక పరిణామాలు చేదు నిజాలు తెలియజేస్తున్నాయి అని అన్నారు. ప్రపంచంలో అణిచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞాన శాస్త్రం. అది ఆర్థికంగా సామాజికంగా అణిచివేతకు, దోపిడికీ గురిచేయబడుతున్న సమూహాల కార్యచరణకు మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కమాన్ డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్, ఎస్కే కాశీం, నగర కార్యదర్శి పాముల మోహన్ రావు జిల్లా నాయకులు శీలం సుదర్శన్, ఐ.వెంకన్న,వై జానకి, మురళి,మాదారపు ఉమా శంకర్, గొర్రెపాటి రమేష్, బేతంపూడి నాగరాజు, చల్ల ఉపేందర్,ఆళ్ళ గురవయ్య, శ్రీనివాసరెడ్డి, బడే సాబ్, నరసింహా, శంకర్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగిసిన ఇంటర్ పరీక్షలు

# కేరింతలు కొట్టిన విద్యార్థులు



**కెరటం న్యూస్ మార్చి 14 దుమ్ముగూడెం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 28 , 29 తేదీలలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 13 వ తేదీతో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు పూర్తి కాగా గురువారంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు పూర్తి అయ్యాయి ఇంటర్ ఇంటర్ పరీక్షల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇంటర్ పరీక్షలలో ఎటువంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఉండేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు భద్రతా చర్యలు చేపట్టిన దృశ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తపరుస్తూ కేరింతలు కొట్టారు ఇంటర్ పరీక్ష ఫలితాలలో మంచి ర్యాంకులు సాధిస్తామని విద్యార్థులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## కారు ద్విచక్ర వాహనం

# ఢీకొని యువకుడు మృతి

**కెరటం న్యూస్ మార్చి 14 దుమ్ముగూడెం**



కారు ద్విచక్ర వాహనము ఢీ కొట్టుకున్న ఘటనలో దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామానికి చెందిన రాయపూడి కళ్యాణ్ 28 అనే యువకుడు మరణించాడు ఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ప్రకారం రేగుబల్లి గ్రామానికి చెందిన రాయపూడి.కళ్యాణ్ రేగు బల్లి గ్రామంలోని తన అత్త గారి ఇంటి నుండి తన ద్విచక్ర వాహనం పై తన ఇంటికి వెళ్తుండగా రేగు బల్లి గ్రామం సెంటర్ కి వచ్చే సమయానికి భద్రాచలం నుండి లక్ష్మీ నగరం వైపు వస్తున్న కారు ఎదురు ఎదురుగా డి కొనడంతో కళ్యాణ్ కి తీవ్ర గాయాలు అయ్యి ఘటన స్థలంలోనే మృతి చెందాడు రాయపూడి కళ్యాణ్ రోడ్డు ప్రమాద దుర్ఘటనలో మృతి చెందడంతో ఆయన కుటుంబంలో రేగుబల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి చేతి కందిన కొడుకు కుటుంబాన్ని పోషించడంలో తనకి తోడుగా ఉంటాడనుకున్న తరుణంలో రోడ్డు ప్రమాద రూపంలో అర్ధాంతరంగా ప్రాణాలు విడిచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని తండ్రి ఏసురత్నం , కుటుంబీకులు బోరున విలపిస్తున్నారు మృతి తండ్రి యేసు రత్నం పిర్యాదు మేరకు ఎస్. ఐ కేశవరావు కేస్ నమోదు చేసి మృతదేహానికి భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో పోస్ట్ మట%శీ% నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యలకు అప్పగించారు పోలీసులు ఈ కేసు పై దర్యాప్తు చేస్తున్నారు

## ప్రపంచ పీడిత ప్రజల విముక్తి

# సిద్ధాంత కర్త కారల్ మార్క్స్

➢ రాజ్యాంగాన్ని మార్చడం కోసమే 400 సీట్లకు బిజెపి ప్రయత్నాన్ని అడ్డుకోవాలి

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**




శ్రమకు తగ్గ ఫలితం చెల్లించకుండానే అదనపు విలువలను కొల్లగొట్టడం ద్వారా పెట్టుబడి ఎలా లాభపడుతుందో కారల్ మార్క్ బట్టబయలు చేశారనీ, వర్గ పోరాట సిద్ధాంతాన్ని స్వీకరించి కార్మిక వర్గం సోషలిజాన్ని సాధించుకోడానికి నిర్వహించాల్సిన చారిత్రక పాత్రను కమ్యూనిస్టులకి కార్మిక వర్గానికి ఉందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరావు అన్నారు.కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మార్క్స్ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో ఉద్భవించిన గొప్ప ఆలోచనా పరులలో ప్రముఖులుగా కార్ల్ మార్క్స్ ని నేటికీ పరితపిస్తూనే ఉన్నారనీ, మార్క్స్ రచనలు ఆయన కాలానికే పరిమితమైనవి కాదనీ, ఇప్పటికీ అవి గొప్ప ఆసక్తిని, చర్చను లేవనెత్తేవిగా ఉన్నాయి. 2008 లో బ్యాంక్లు, స్టాక్మార్కెట్లు ప్రపంచ వ్యాపితంగా కుప్పకూలిపోయి, ప్రపంచ ఆర్థిక సంక్షోభం తలెత్తిన సందర్భంలో రుజువైంది. మార్క్సిస్టు సిద్ధాంత వ్యతిరేకులు కూడా పెట్టుబడి గ్రంధాన్ని చదివి సంక్షోభ కారణాలను నాడు అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టుబడిదారి విధానం నిరంతరం అస్థిరతను ఎదుర్కుంటుందని మార్క్స్ చేసిన సూత్రీకరణ రుజువు చేయబడింది. మార్క్సిజానికి కాలం చెల్లిందని, వర్గ పోరాటాల శకం ముగిసిందనే వారికి ప్రపంచంలో సంభవిస్తున్న అనేక పరిణామాలు చేదు నిజాలు తెలియజేస్తున్నాయి. ప్రపంచంలో అణిచివేయబడుతున్న వర్గాలకు మార్క్సిజం ఒక విజ్ఞాన శాస్త్రం. అది ఆర్థికంగా సామాజికంగా అణిచివేతకు, దోపిడికీ గురిచేయబడుతున్న సమూహాల కార్యచరణకు మార్గదర్శి అని అన్నారు. మోడీ రాజ్యాంగాన్ని మార్చేందుకు 400 సీట్లు కావాలని బాహాటంగా ప్రకటిస్తున్నాడని రాజ్యాంగంలో లౌకిక పదాన్ని తీసేస్తామని దాచుకోకుండా మాట్లాడుతున్నారని దీని విషయంలో దేశంలో ఉన్న ప్రజలందరూ అర్థం చేసుకొని దేశానికి ఉన్న ఫాసిస్టు ప్రమాదం నుండి బయటపడేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేశ్వర్లు సివై పుల్లయ్య జి రామయ్య ఆవుల అశోక్ నాగేశ్వరరావు వెంకయ్య అర్జున్ రావు వెంకట్ రెడ్డి నాగేశ్వరరావు శిరోమణి ఝాన్సీ లాల్మియా శీను తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**థాను నాయక్ వర్ధంతి సభను జయప్రదం చేయండి**

**గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్**

**కెరటం న్యూస్:ఖమ్మం రూరల్**



ఖమ్మం జిల్లా గిరిజనుల సమగ్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రామావత్ శ్రీరామ్ నాయక్ అన్నారు. మండలంలోని పెద్దతండా గ్రామంలో గురువారం శ్రీరామ్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు థాను నాయక్ 74వ వర్ధంతిని ఈ నెల 20వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని,ఈ వర్ధంతి సభకు గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.దేశంలో బిజెపి గిరిజనుల పట్ల అవలంబిస్తున్న విధానాలను గిరిజనులకు వివరించారు.గిరిజన నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని భూమిలేని గిరిజనులకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణలో గిరిజనలు చాలా వెనకబాటుకు గురవుతున్నారని వారిని ఆదుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బిజెపి అధికారం చేపట్టాక గిరిజనులపై దాడులు అధికమయ్యాయని విమర్శించారు.గిరిజనులపై ఎవరైనా వివక్ష చూపెట్టిన,దాడులు చేసిన కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు భూక్య కృష్ణ నాయక్,తేజావత్ కృష్ణ కాంత్ ,భూక్య నాగేశ్వరరావు,బోడా మోహన్ పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణా పట్టించుకోని పోలీస్ అధికారులు,మైనింగ్ అధికారులు

**కెరటం న్యూస్ ఖమ్మం**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ మున్నేటి నుంచి అక్రమంగా తరలిస్తున్న ఉసిక దందాని పట్టించుకునే అధికారులు ఎవరూ లేరా? లేకుంటే ప్రభుత్వ నిర్లక్ష్యమా?ఎటువంటి స్పందన లేని పోలీస్ అధికారులు మరియు మైనింగ్ అధికారులు. రాత్రి సమయంలో 10 గంటలు దాటిన తర్వాత విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వాహనదారులు . పోలీస్ యంత్రాంగం కూడా గప్చుప్ చమరు బుడ్డి అనే రీతిలో ఏర్పడింది. రాత్రి సమయం పది గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు జరిగే అక్రమ ఇసుక రవాణా పట్టించుకునే నాధుడే లేడు. ఈ అక్రమ రవాణా ఇసుకపై తక్షణమే ప్రజలు కోరుకుంటున్నారు. తెల్లవార్లు నిద్రలేని రాత్రులు గడుపుతూ నిద్రమత్తులో జరగరాని ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి. అయినప్పటికీ పోలీసు అధికారులు నిర్లక్ష్యం. ఓవర్ లోడ్ తో మరియు ఓవర్ స్పీడ్ తో వెళ్తున్న వాహనాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఏలూరి



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లాలోని పలు ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు ఏలూరు శ్రీనివాసరావును అభినందించారు.



## సిసి రోడ్డుకు శంకుస్థాపన

**కెరటం న్యూస్ మధిర ప్రతినిధి**

మధిర మండలం ఖాజీ పురం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అట్టి సిసి రోడ్డును ఈరోజు ఖాజీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దారా బాలరాజు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, ఖాజీపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కరీముల్లా,మైనార్టీ నాయకులు ఏం డీ ఫయాజ్, కమాల్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**కెరటం న్యూస్ మధిర ప్రతినిధి**

మధిర తాహాసిల్దార్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తాహాసిల్దార్ కార్యాలయం నందు తాహాసిల్దార్ వెంకటేశ్వర్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మధిర మున్సిపల్ కమిషనర్ ఎండి షఫీ ఉల్లా , మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, ఎంపీపీ మెండెం లలిత, వార్డ్ కౌన్సిలర్లు ఎర్రగుంట లక్ష్మి, మునుగోటి వెంకటేశ్వరరావు చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, కర్నాటి రామారావు, ఎర్రగుంట రమేష్, పారుపల్లి విజయ్, అద్దంకి రవికుమార్, చావా వేణు, కొరం పల్లి చంటి కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**కెరటం న్యూస్ కారేపల్లి**

కారేపల్లి మండల పరిధిలోని వెంకట్యా తండా గ్రామానికి చెందిన రైతు గుగులోతు దేశ్య (55) అప్పుల బాధ తో మనస్థాపం చెంది ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు.మృతుడు దేశ్యా కుటుంబ సభ్యులను గ్రామస్థులతో కలిసి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు .పెద్దకర్మ కార్యక్రమానికి తమవంతు సహాయంగా 50 కేజీల బియ్యం ను కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న సహాయ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భర్త గుగులోత్ భగవాన్ లాల్,మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ శ్రీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్ నాయక్, నాయకులు జర్పుల లాలు,గుగులోత్ బాబులాల్, బానోత్ వెంకట్రామ్,బానోత్ రమేష్,గుగులోత్ శివ,అంగోత్ కుమార్,ఇస్లావత్ కృష్ణ,గుగులోత్ సాయికుమార్,బానోత్ ప్రేమ్,బానోత్ ఉదయ్,అంగోత్ నివాస్, జర్పుల హేమంత్,గ్రామస్థులు వాంకుడోత్ హీరాలాల్,వాంకుడోత్ కృష్ణ,భూక్యా భావుసింగ్, అంగోత్ శివలాల్,భూక్యా బిచ్చు తదితరులు పాల్గొన్నారు..

# ఇఫ్తార్‌కు ప్రభుత్వం అత్యంత ప్రాధన్యత

- మొదటి శుక్రవారం రోజునే ఏర్పాటు చేశాం
- రంజాన్ ఏర్పాట్లకు నిధుల కొరత లేదు
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2263 కోట్లు
- ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాన్సెప్ట్ తరహాలోనే మైనార్టీ రెసిడెన్షియల్స్



**కెరటం న్యూస్ మధిర**

రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్‌కు అత్యంత ప్రాధన్యత ఇస్తున్నదని, అందుకనే మొదటి శుక్రవారం రోజున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశామని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రంజాన్ ఏర్పాట్లకు నిధుల కొరత లేదన్నారు. నెల 15 న ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. బందోబస్తు, పార్కింగ్, విద్యుత్తు, మెడికల్, వాటర్ సరఫరా, ప్రోటోకాల్, రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఏలాంటి లోపాలు తలెత్తకుండ అధికారులందరు సమన్వయంతో పని చేయాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. మైనార్టీ సంక్షేమ శాఖ, పోలీస్, సమాచార శాఖ, జి.హెచ్.యం.సి, ఆర్ అండ్ బి, విద్యుత్ , వాటర్ బోర్డ్ , అగ్నిమాపక శాఖ తదితర శాఖలు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారం రోజున ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వంకు మైనార్టీల పట్ల ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నదని అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖకు ప్రభుత్వం రూ.2263 కోట్లను బడ్జెట్ లో కేటాయించిందని అన్నారు. గడిచిన మూడు నెలలో మైనారిటీల సంక్షేమానికి రూ.478.56 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాన్సెప్ట్ తరలోనే రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. అద్దె భవనాల్లో నడుస్తున్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను సొంత భవనాల్లో నిర్మించేందుకు స్థలాలను సేకరించాల్సిందిగా ఆదేశించామని ఆయన తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖలో మొత్తం ఐదు చైర్మన్ పోస్టులు నియమించడంతో పాటు హైదరాబాద్ పాతబస్తీలో మెట్రో లైన్ , మీర్-ఆలమ్‌లో కేబుల్ వంతెనను నిర్మించేందుకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో ముస్లీమ్ సోదరులు నమాజ్ చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇఫ్తార్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, త్రాగు నీరు, మొబైల్ టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లాహ్ హుస్సేనీ, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ , క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపాక్ జాన్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, జి.హెచ్.యం.సి కమీషనర్ రోనాల్డ్ రోస్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంత రావు, నగర అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ , మైనారిటీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్, కాంతి వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు

- వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించాలి
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుబాగం ఎస్.కెఎం.ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మదగ్ధం

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**


రైతాంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదని గతంలో ఈ విషయం పలుమార్లు రుజువైందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పోరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం జేబుసంస్థగా మారిందన్నారు. సంయుక్త కిసాన్మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం పాతబస్టాండ్ సెంటర్లో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళనలు నిర్వహించారు. ఆందోళననుద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ గత మూడేళ్ళుగా మద్దతు ధర కోసం రైతాంగం పోరాడుతుంటే మొడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోక పోగా రైతులపై తూటాలను గురిపెడుతుందన్నారు. అనేక మంది రైతులు పోరాటంలో ప్రాణాలను కోల్పయారని ఆయన ప్రభుత్వం రైతులపట్ల కక్ష్యపూరిత వైకరి ప్రదర్శిస్తుంది తప్ప సానుకూల ఆలోచన చేయడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే విధంగా మూడు నూతన సాగుచట్టాలను తీసుకొచ్చిందని రైతాంగ పోరాటం వలన తాత్కాలికంగా నిలుపుదల చేసినా మరోసారి అములుకు కేంద్రప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా, ఆరెస్టులు చేసినా, తూటాలను పేల్చినా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని హేమంతరావు స్పష్టంచేశారు. వ్యవసాయ రంగం ప్రభుత్వం ప్రోత్సాహం లేక మరింత సంక్షోభవం లోకి కూరక పోతుందన్నారు. కార్పోరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయల రాయతీలిచ్చే బీజేపీ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించమంటే మీనమేషాలెకిస్తుందన్నారు. ఇప్పటికే లక్షలాది కుటుంబాలు వ్యవసాయం నుంచి వెనుదిరిగాయని, చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి పట్టణాలలో దినసరి కార్మికులుగా జీవిస్తున్నారని హేమంతరావు తెలిపారు. వ్యవసాయం రంగంపై ఇప్పటికీ 65 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో రైతాంగ పోరాటాలు మరింత ఉధృతమవుతాయని హేమంతరావు తెలిపారు.సి.పి.ఎం. రాష్ట్ర నాయకులుపొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులను కేంద్రప్రభుత్వం దోషులుగా పరిగణిస్తున్నదని ఆరోపించారు. దేశానికి వెన్నెముకైన రైతులు ఇబ్బందులు పెడుతున్న బీజేపీ సర్కార్క రానున్న ఎన్నికల్లో పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యవార వేత్తలకు కోట్ల రూపాయల అప్పులను రద్దుచేసిన బీజేపీ రైతుల విషయంలో మాత్రం శత్రుదోరణి అవలంభిస్తున్నదన్నారు. ఉద్యమాన్ని విస్తరించి బహుముఖ పోరాటాలద్వారా ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఆయన పిలుపు నిచ్చారు.సి.పి.ఎంఎల్. మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ కార్పోరేట్ల చుట్టంగా రైతు వ్యతిరేకిగా పనిచేస్తున్నారన్నారు. వేలాది మంది రైతులు మూడు



సంవత్సరాలుగా ఆందోళన చేస్తుంటే సమస్య పరిష్కారానికి కనీస ఆలోచన చేయక పోవడం శోచనీయమన్నారు. గిట్టుబాటు ధరలేక రైతులు అప్పులపాలవుతున్నారని మద్దతు ధరప్రకటిస్తే రైతులకు కొంత స్వాంతన చేకూరుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇదే రీతిన వ్యవహరిస్తే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.ఈకార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్, అడసా రామకోటయ్య, మిడికంటి వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, రైతుకూలీ సంఘం నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్, సిపీ.ఐ నాయకులు జమ్ముల జితేందర్రెడ్డి, శింగునర్సింహారావు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సి.హెచ్. సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, రాజేందర్,ప్రకాష్, వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కేన్సర్ రోగుల సేవలకు సీఎం రేవంత్ చేయూత

- బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి లీజు గడువు పెంపు
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నామ, బాలకృష్ణ



**కెరటం న్యూస్ ఖమ్మం, మార్చి 14**

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన బసవతారకం కేన్సర్ ఆసుపత్రి 24 సంవత్సరాలు గా రోగులకు విశిష్ట సేవలందిస్తోంది. కేన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ , బోర్డు సభ్యుడు నామ నాగేశ్వరరావు, ఇతర బోర్డు సభ్యులు వైద్య సిబ్బంది సహాయ సహకారాలతో దేశంలోనే అత్యున్నత కేన్సర్ హాస్పిటల్ లో ఒకటిగా పేరొందింది. గత ఇరవై నాలుగు ఏళ్లుగా కేన్సర్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్న హైదరాబాద్ నగరంలోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ భూమి లీజు గడువును మరో 30 సంవత్సరాల పాటు పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, సమాజ సేవకుడు, మానవతావాది , పేదల పక్షపాతి, కేన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు డైరెక్టర్ నామ నాగేశ్వరరావు గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అతని నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

**కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ళు**

కేన్సర్ రోగుల సేవల్లో 24 ఏళ్ల ప్రస్థానం... కేన్సర్ రోగులకు సేవలందిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చి ఇనిస్టిట్యూట్ కు లీజు గడువు పెంపు పట్ల నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. 24 ఏళ్లుగా కేన్సర్ రోగులకు బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి అందిస్తున్న సేవలు, రీసెర్చి ఇనిస్టిట్యూట్ లో కేన్సరు పై సాగుతున్న పరిశోధనల గురించి నామ నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. బసవతారకం హాస్పిటల్ సేవలను అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి నామ సేవలను కొనియాడారు. ఆసుపత్రి ట్రస్టు చైర్మన్, సినీనటుడు నందమూరి బాలకృష్ణ ,బోర్డు డైరెక్టర్ల తరుపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎన్టీఆర్ కోసం నామ ఆరాటం**

స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఖమ్మం పట్టణంతోపాటు పార్లమెంటులో పెట్టించిన ఘనత మన ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుదే. పార్లమెంటులో నామ చేసిన పోరాటంతోనే కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. దీంతోపాటు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఖమ్మం ఎంపీ, లోక్ సభ పక్ష నాయకుడు నామ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. దీనికోసం రాజీలేని పోరాటం సాగించారు.

**అభివృద్ధితోపాటు స్వచ్ఛంద సేవలే నామ ఆశయం**


ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంతోపాటు తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ఎంపీగా, లోక్ సభ పక్ష నేతగా సమర్ధంగా పనిచేస్తూనే పేదల కోసం నామ నాగేశ్వరరావు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక వైపు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ట్రస్టు డైరెక్టరుగా రోగులకు సేవలు అందిస్తూనే మరో వైపు తన సొంత నిధులతో తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్టును ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలను వివిధ రకాల సంక్షేమ పనులకు విరాళంగా అందిస్తున్నారు.

**విద్యార్థుల చదువుకు ఆర్థికసాయం**

వేలాదిమంది పేద విద్యార్థుల చదువుల కోసం నామ ఆర్థిక సాయం అందిస్తున్నారు. విద్యార్థి దశలో చదువుకునేందుకు తాను పడిన కష్టాలు ఎవరూ పడకూడదని నామ నాగేశ్వరరావు పేద విద్యార్థుల చదువుకు చేయూత అందిస్తూ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారు. ఎన్నెన్నో స్వచ్ఛంద సేవలు చేస్తున్న నామ నాగేశ్వరరావును మనమందరం ఆశీర్వదిద్దాం.

**కుమారుడి పెళ్లికి రావాలని సీఎం రేవంత్ కు నామ ఆహ్వానం**

ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ శేష మన్నో జ్యోతి వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి కుమారుడి వివాహ పత్రికను అందజేసి, ఆహ్వానించారు. నామ వెంట ఆయన సోదరుడు నామ రామారావు, కుమారుడు భవ్య తేజ ఉన్నారు.





## విగ్రహ, బొడ్రాయి ప్రతిష్టల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

**కెరటం న్యూస్ మార్చ్ 14 దుమ్ముగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం చిన్న బండి రేవు గ్రామంలో నూతనంగా నెలకొల్పిన శ్రీకృష్ణ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ఏర్పాటు కార్యక్రమాలు ఐదు రోజులపాటు జరగనుండగా మొదటి రోజైన గురువారం విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ఏర్పాటు కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయ పండితులు గ్రామస్తులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి , గుడి ఉండాలని అన్నారు దేవుడి ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం జడ్పిటిసి తెల్లం సీతమ్మ ఆలయ పండితులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**కెరటం న్యూస్ సీరోల్**

గురువారం సీరోల్ మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడుకోలు సమావేశంలో జరగబోయే 10వ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో విద్యార్థులకు పరీక్షల్లో సహాయపడే పెన్సిల్ పెన్ మరియు ఫ్యాడు స్కేలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు అట్టూరి సంగన్న మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ సభ్యులు మరియు సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తగరం ఉప్పలయ్య గారు సహకారంతో అందజేయడం జరిగింది పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలని వాళ్లు అభినందించారు



## అంగన్వాడీ కేంద్రాలకు బరువుల మిషన్లు పంపిణీ

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**

సారధి నగర్ జూబ్లిపుర 48వ డివిజన్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శ్రీ రామ మందిరం దగ్గర అంగన్వాడి కేంద్రాలకు డిజిటల్ మిషన్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షులు బోజడ్ల సత్యనారాయణ , డివిజన్ ఇంచార్జ్ తవిడ బోయిన రవీంద్ర , మహిళా అధ్యక్షులు సింగారం యకలక్ష్మి , మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య తదితరుల ఆధ్వర్యంలో డిజిటల్ వేయింగ్ మిషన్ పంపిణీ జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిడిఓ హరిత , సూపర్వైజర్ , హెడ్ మాస్టర్ నీరజ పాల్గొన్నారు . ఈ వేయింగ్ మిషన్ లకు సహకరించిన దాతలు పండ్ల ఉదయభాస్కర్ పద్మా మరియు 48వ డివిజన్ బూత్ బాధ్యులు పాల్గొని జయప్రదం చేసినారు .

## కార్పొరేషన్‌ల ఏర్పాటు పై హర్షం

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాల మాదిగ మరియు ఇతర కులాలకు 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఆయా కులాల్లో చైతన్యానికి వారి ఆర్థిక అభివృద్ధికి ఈ కార్పొరేషన్ లు ఉపయోగపడతాయని లింగాల రవికుమార్ అభిప్రాయపడ్డారు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ఇతర ఓసి కులాల్లో జనాభా మరియు ఆర్థిక ప్రాతిపదికన కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తే ఆయా కులాల్లోని పేదలు ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారని లింగాల రవికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు

## మానవాళికి దిక్సూచి కార్ల్ మార్క్స్

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**

మానవాళికి దిక్సూచి గా నిలిచిన కార్ల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా మంచికంటి భవన్ లో మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమాన్ని ఉదేసించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్ మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థ ను రూపుమాపడానికి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ దాస్ కాపిటల్ అనే గ్రంథాన్ని రచించి దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలని, అందరూ సమానంగా ఉండే సోషలిస్ట్ వ్యవస్థ తీసుకురావాలని మానవాళికే ఒక పాఠాన్ని నేర్పిన మహానుభావుడు కార్ల్ మార్క్స్ అని అన్నారు .మార్క్స్ మరణించి 141 అయినప్పటికీ నేటికీ ఆయన కలలు కన్న సమాజం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు మేధావులు నూతన సమాజం కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. మార్క్సిజం ఒక అజేయ శాస్త్రం అని మార్క్సిజమే లేకపోతే సైన్స్ కూడా ముందుకు సాగేది కాదని అన్నారు. శాస్త్రీయ బద్ధమైన విధానంతో కార్మికులు పెట్టుబడుదారులు మధ్య ఘర్షణ అనేక వివాదాలు వచ్చినప్పటికీ చివరికి కార్మిక వర్గమే విజయం సాధిస్తుందని చెప్పిన మహోన్నత వ్యక్తి మార్క్స్ అని అన్నారు. సోషలిస్టు దేశాలు నేటికీ పెట్టుబడుదారి వర్గానికి సింహ స్వప్నంలా ఉన్నాయని ఆయన అన్నారు భారతదేశంలో మార్క్సిస్టు మూలాలు బలంగా ఉన్నాయని కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తున్న మతోన్మాద బీజేపీపై నిర్దిష్టమైన అంచనాలు కట్టి వడ గూర్చి వాళ్లకు వ్యతిరేకంగా ఆక్సిజన్ అమలు చేయాలని ఆ రకమైనటువంటి విధి విధానాలతో కార్మిక కర్షక మైత్రితో ఉద్యమాలు నిర్మించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు డి వీరన్న, జునుమల నగేష్ ,పి రాజారావు, కూరపాటి సమ్మయ్య, సలీం, భద్రం సుబ్బారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పదవతరగతి పరీక్షల సామాగ్రిని సమకూర్చిన పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ పరీక్షల సామాగ్రిని అందించిందిఖమ్మం నగరంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పదవత రగతి చదువుతున్న అరవై మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం ఛారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య పరీక్షల సామాగ్రిని గురువారం అందించారు.గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శైలజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పరీక్షల సామాగ్రిని అందించారు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ప్రయోజకులుగా ఎదిగి సమాజ గుర్తింపు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.